# శరత్ చెప్పిన కథలు

తెనిగింపు: సాంబశివరావ్ బొబ్బిళ్ల



## శ్మశాన కాళీ మహిమ

సాహిత్యవేత్త సౌరీంద్రమోహన్ ముఖోపాధ్యాయులవారు జరిపించిన ఆ సాహితీ సమావేశంలో చాలామంది పాత దోస్తులంతా కలుసుకున్నారు. శరచ్చంద్రుడు కూడా వొచ్చాడు. సౌరీంద్రమోహన్ శరత్ బాబు బాల్య స్నేహితుడు. అక్కడెన్నెన్నో వ్యవహారాలపైన జ్ఞాన ఛర్చ జరుగుతోంది. ఓ అయిమూలని కూచున్న నలుగురైదుగురు పెద్ద మనుష్యులు, కలల్లో దేవత లవుపించి ప్రసాదించే వేళ్లూ, మూలికల తాలూకు మహత్తుగురించి ఏవేవో వూసులాడుకుంటున్నారు. కొందరేమో అవివాలా మంచి వంటున్నారు. "మరికొందరు అబ్బే, బొగెసురూ అవన్నీ చాదస్తం," అంటున్నారు.

"అంహా. అలా కొట్టి పారేస్తే యెలా చెప్పండి! శ్మశానాలలో సాక్షాత్తు ఆ కాళికాదేవి ప్రత్యక్షమై ప్రసాదించిన మందుల సంగతులు బోలెడన్ని లోగడ ఆలకించాం. ఇప్పుడాలకిస్తున్నాం. అవన్నీ కట్టుకథలని కొట్టి పారెయ్యకలమా చెప్పండి. అమావాస్య నాడు, అర్ధరాత్రి గట్ల భగభగ మండే శ్మశానం వద్ద సాధకం చేస్తే యెంతో గొప్ప ఫలితం వుంది. లేకపోలేదు. అలాంటప్పుడు మంచి మంచి మందులు దొరుకుతాయన్న మాటే కాదు; ఒక్కొక్కప్పుడు అదృష్టం కలిసొస్తే ఆ కాళీ మాతను కళ్ళారా చూడవొచ్చు కూడాను," అంటూ ఓ చిన్న వుపన్యాసం దంచాడోహాయన.

అందరి మధ్యా కూచున్న శరత్ బాబు అంతవరకూ కిక్కురు మనకుండా, ఆయన గారి వుపన్యాసమంతా ఆలకిస్తున్నాడు. వల్లకాట్లో కాళికాదేవి ప్రస్తావన ఆలకించటంతోనే ఆయన కాస్త పద్దుకుని, "అయ్యా మీరంతా మాట్లాడుకోటం వింటూంటే, కాళీ సాధకుడు మా హరిపదుడి ముచ్చట జ్ఞాపకం వస్తోంది." అన్నాడు.

'హరిపదుడెవరు చెప్మా' అని అందరూ ఆయనకేసి ఆత్రుతగా చూశారు.

అప్పుడు శరత్ ఆ ముచ్చటేదో యిలా చెప్పటం మొదలెట్టాడు:

"హరిపదుడు మా వూరివాడే. తల నిండా నిడుపాటి జటలు, కాషేయుల రక్తాంబరాలు, మెళ్ళో రుద్రాక్ష మాల, నొసట అరరూపాయికాసంత కుంకుంబొట్టు అతగాడి మొహం చూసీ చూడగానే అతనో కాళీ సాధకుడని యిట్టే పోల్చెయ్యొచ్చు. అసలు మా వూళ్ళోనే గాకుండా, ఆ చుట్టుపట్ల వుండే పల్లెటి గ్రామాలన్నిట్లోనూ హరిపదుడంటే మాంచి పేరు! ఎవరికేనా జ్వరమో, అమ్మవారో పట్టుకుందంటే, భయపడి బెంగపెట్టుకోవాల్సిన పని వుండేది కాదు. ఎలాగో కాస్త తంటాలుపడి, హరిపదుడింటి కెళ్లి దేవివారి నైవేద్యానికి బేడో, పరకో యిచ్చుకుంటే ఆ రాత్రికి రాత్రే ఆ జబ్బు నయమైపోయేది. పట్టిన అమ్మవారు పది ఆమళ్ళ దూరం పారిపోయేది. ఇహ కాస్త కాస్త పెద్ద జబ్బే అయితే మళ్లా అమావాస్య వొచ్చేదాకా అర్రులుచాస్తూ కూచోవాల్సొచ్చేది. అమావాస్య వెళ్ళిన మర్నాడు, రామబాణం లాంటి మందుల్ని పట్టుకుని, హరిపదుడు గుమ్మంముందు తయారయ్యేవాడు. ఆమందు అన్నారో, కాళీమ్మగారు సాక్షాత్తూ శ్మశానంలోకి వెంచేసి, స్వహస్తాలతో అతగాడికిచ్చినవో, లేకపోతే 'ఇదుగో అబ్బీ' ఫలానా వేరూ, ఫలానా మూలికా కలిపి నూరే ఫలానామం దవుతుందనీ, దాన్ని ఫలానా అనుపానాని కివ్వాలనీ, స్వయంగా చెబుతుందోగాని, ఆ మందుల్ని తయారు చేసి మరీ తయారయ్యేవాడు హరిపదుడు.

ఇంతకీ హరిపదుడి మీద అంతేగానల ని చూపుచూసే తల్లెవరో మీరీపాటికి గ్రహించే వుంటారనుకుంటా. శ్మశానవాసిని, పుర్రెల మాలను ధరించే జగజ్జనని, సాక్షాత్తూ ఆ కాళికా అమ్మవారే, అతగాడి తల్లి. అర్ధరాత్రిగట్ల వల్లకాట్లోకెళ్ళి యేదో కొష్ఠం పై కూచుని హరిపదుడు "అమ్మా, అమ్మా" అని అరుస్తూ పిలుస్తూంటే, ఆ ప్రళయ భయంకర జగన్మాతకు మనస్సంతో చివుక్కుమని గిజగిజ కొట్టుకొంటుంది. ఆ వశంగా 'ఇదుగో, ఇక్కడే వున్నా'నంటూ, వెంటనే హరిపదుడున్న చోటుకి పరుగెత్తుకు మరీ వొచ్చేస్తుంది. హరిపదుడికా తల్లి ఎంతసేపు ఎన్నెన్ని కబుర్లు చెప్పుందనుకున్నారు. అప్పుడు తను, "అమ్మా! వూళ్ళో ఫలానా వాడికి ఫలానా జబ్బుపట్టుకు పీడిస్తోంది. ఏం సెలవు?" అని అడిగితే, ఆ మహామాత అతను చెప్పిందంతా ఆలకించి అందుకు పనికొచ్చే మందులేవో ప్రసాదిస్తుంది. అలాంటి మహిమా, మహత్తూ గలిగినటువంటి మహానుభావుడు హరిపదుడంటేను. అతగాడు చెప్పిన మాట [illegible] అలదంటె నమ్మండి.

ఎలా కాళీమాతను దర్శనం చేసుకునే సంగతి అలావుంచండి. అమావాస్య నాడు అర్ధరాత్రిగట్ల, కన్ను చించుకున్నా కనిపించని కారుచీకట్లో, వల్లకాటికెళ్ళి యే చితిపైనయినా ఒక్కగడిసేపు కూచోగలిగే పాటి గుండెలెవరికేనా వున్నాయా? ఈ చుట్టూతా వుండే వూళ్ళల్లో అంత దమ్ములున్న మొనగాడెవడేనావుంటే రమ్మనండి బస్తీమే సవాల్" అంటూ రొమ్ము విరిచి జబ్బలు చరిచి, అరిచేత్తాడు హరిపదుడు.

నిజం చెప్పాల్సొస్తే ఆమాట లతగాడి నోటివెంట వినాల్సిన పనే లేదండి. ఎందుకంటే అతగాడి సవాలు నెగుర్కొనే మొనగాడింతవరకూ ఎక్కడా అవుపించలేదు. పైపెచ్చు హరిపదుడంత కరాఖండీగా సాధకం చేయ్యడం కళ్లారా చూశామని వూళ్ళో ఎంతో మంది చెప్పారాయెను! వల్లకాట్లో వో చితిపైకూచుని అతను కలవరపడే గొంతుపెట్టి "అమ్మా—అమ్మా" అంటూ అరిచేదృశ్యం స్పష్టంగా కనిపించిందాయెను.

అవునా, ఇంతవరకూ క్షేమంగ్గా, సుఖంగా సజావుగా కూడా వుంది. ఇంతవరకే మేం కూడా మాంచి నమ్మకంగా వుండేవాళ్ళం. కాని తర్వాత, తర్వాత హరిపదుడు చెప్పే ముక్కల్ని మాత్రం మేం వొప్పుకునేందుకు సుతరామూ యిష్టపళ్ళేదు సుమండీ! అప్పట్లో మేంబాగా చిన్నవాళ్ళం. కుర్ర నాగమ్మలం. తోటపెద్దుల్లా తిని బలాదూరు తిరగడమే మా పని. మాంచి పైలాపచ్చీసుగా వుండేవాళ్ళ మేమూ ఎలాంటి తగూ, తవ్వాయిల, కయినా యిట్టే తయ్యారైపోయేవాళ్ళం. అందుకని హరిపదుడన్న మాటలేవీ మాకంతగా రుచించలేదు. మా గ్యాంగ్ లో 'కిన్నా' అనే వాడొకడున్నాడు. మహా కేటుగాడు. చిన్నప్పుడెత్తుల్లో ఓహాటో రకం. వాడు ఉండుండి మాతో

# ★ శ్మశాన కాళిమందులు ★

అన్నాడుకదా, "ఒరేయ్ ఇదుగో. ఈ హరిపదు డేవో పెద్ద బిగుర్లు బిగుర్తున్నాడు. అతని కేవో శ్మశానంలో కాళిమాత సాక్షాత్తుగా ప్రత్యక్షమై, అతన్ని స్వయంగా పలకరించి మందు లిస్తుందట. అదేదో మనం కూడా కళ్లారా చూసి మన జన్మ తరింపజేసుకోవాలి. అందుకని వొచ్చే అమావాస్యనాడు, మనంకూడా శ్మశానానికి వెళ్దాం. అతను చెప్పినవన్నీ దప్పిలో, నిజమో కనిపెడ్దాం."

'చూసి రండర్రా' అంటే కాళ్ళు మరీ వొచ్చే బాపతు వాళ్ళం. అలాటి పని యేదో ఒకాటి మాకు పురమాయించటమే తరవాయి గాని, దాన్ని తుదీ మొదలూ చూసేయకుండా ఓ పట్టాన వొదిలిపెడ్తామా? - సరే నంటే సరే ననుకున్నాం.

అనుకున్నట్టే అమావాస్యనాడు అర్ధరాత్రప్పుడు మేమంతా కట్టగట్టుకున్నట్టు, నింపాదిగా వల్లకాటి దిబ్బలమీది కెళ్ళాం. అసలే వల్లకాడు. ఆ మీదుమీ అమావాస్య. అప్పుడక్కడ చీకటెంత దట్టంగా వుందో చెప్పటం చాలా కష్టం. మేం పక్కపక్కంటే నడుస్తున్నాం గాని, అసలు దగ్గరుండే వాణ్ణి పోలిక్కట్టడమే మహాయిబ్బందిగా వుంది. అంత కారు చీకటి.

ఆ వల్లకాటి మధ్యను ఓ పెద్ద రావిచెట్టుంది. మేమంతా ఆ చెట్టుపై కెక్కి టంచన్‌గా కూచుని, హరిపదుడెంత టెంతిట వొస్తాడా అని కళ్ళు గ్యాస్ లైట్లు చేసుకుని మరీ చూస్తున్నాం. అమావాస్యనాటి అర్ధరాత్రంటే, కాళీ సాధకుల కెంతో గొప్ప పండుగలాంటిది గదా! అందుకని హరిపదుడెలాగయినా వొచ్చేతీర్తాడనుకున్నాం. కాని ఏ వేళప్పుడొస్తాడో యెవరికి తెలుసు.

అందుకని గుటుచప్పుడు కాకుండా, వూపిరి బిగిబట్టు కూర్చున్నాం. ఎంతయినా పిల్ల పజ్జగదండీ! కొనకి కాళ్లూ చేతులూ కొరడు బారిపోతున్నాయిగాని, ఆ హరిపదుడసలు రావటం అవుపించదు. ఒకవేళ యీ గుటు కొస్తారట్టయి, మేం యిలా కాపలాకాస్తున్నట్టు అతడికిగాని తెలిసిందో యేంబిటో. అందుకే వొళ్ళంతా కదుములు కట్టినా, అటూ యిటూ ఎటూ కదలకుండా బిక్కపిడతల్లా వుండిపోయాం. చూసి, చూసి హైరానాపడి 'ఇక ఆయన గారీవేళ రారేమోర్రోయ్' అని తేల్చుకున్నాం.

అంతలో ఆ వాటుబాట వెంట ఎవళ్ళో పణుక్కుంటూ వొస్తున్న చప్పుడయింది. పరకాయించి చూద్దుంగదా, ఆ హరిపదుడే నిమ్మళంగా ఆ చెట్టుపైనించిదిగి ఆసణుగుదు వొస్తోన్న వేపుపిల్లుల్లాబయల్దేరాం. మమ్మల్ని నడిపిస్తున్నాడు కోటుగాడు కిన్నా.

కొనకి హరిపదుడోచోట తక్కున ఆగిపోయాడు. అదెవరితో చితేసేమో మరి. చీకట్లో ఏమీ కనిపించటంలేదు. ఆ తర్వాత అతను దానిపైని కూచుని, "అమ్మా-అమ్మా" అంటూ గావుకేకలు పెట్టడం మొదలెట్టాడు. ఆ కేకల్తో ఆ శ్మశానమంతా మారుమోగిపోయింది.

"అమ్మా-అమ్మా-అమ్మా" అను కుంటూ యింకా అరుస్తూనే వున్నాడు హరిపదుడు.

అంతలో టపీమని కిన్నాగాడి బుర్రలో సీమిర్రపకాయలాంటి చిన్న వుపాయం ఒకాటి తట్టింది. అడుగుదీసి అడుగేసుకుంటూ, నింపాదిగా అతడు హరిపదుడున్న వేపు వెళ్లాడు. వెనక నుంచి హరిపదుడి చెవిలో నోరుపెట్టి గమ్మత్తుగా ఆడగొంతుతో, "ఏం నాయనా, ఎందుకు పిలుస్తున్నావ్? ఏం కావాలి?" అంటూ పెద్ద కేక పెట్టాడు.

ఇలా అనే సరికో గమ్మత్తు జరిగింది. మేం వేనో హరిపదుడు కాళికాదేవిని స్తోత్రం చేసి పూజిస్తాడేమో అనుకున్నాం. కాని అలా జరగలేదు. కిన్నా పెట్టిన గావు కేకతో హరిపదుడు నిజంగా తారెత్తి, ఉన్న పళంగా దభేల్న నేలకూలిపోయాడు. పాపం అతగాడు స్పృహతప్పి, పడిపోయాడని యిక వేరే చెప్పాలా?

కిన్నాగాడి దగ్గర అగ్గిపెట్టె వుంది. గభీమని ఓపుల్ల తీసి వెలిగించి చూసి. "ఓరి వీడి సాధకం దుంపతెగా, ఇంతేనా రా యీ కాళీసాధకుడి దమ్ములు! చూశారా, స్పృహ తప్పి పడిపోయాడు," అంటూ మా అందరికీ చూపించాడు.

ఆ పళాన మేమంతా మొరాయించి, జడ్డు జంతువులాటి ఆ హరిపద్దుణ్ణి మోసుకెళ్ళి యెలాగో చెరువొడ్డున పడేశాం. అప్పటికీ హరిపదుడికి తెలివిలేదు. చాలాసేపటిని మొహంపైని నీళ్ళు చిలకరించేక, కొసకెలాగయితేం, మళ్లా ప్రాణాల్తో బయటపడ్డాడు. ఈ భూమ్మీద అతగాడికి నూకలింకా మిగిలివున్నాయిగాం వోను! అతను కాస్త కళ్ళు తెరిచి చూచేసరికి మేం యిక అక్కడెలావుండగలం? అందుకని కాళ్ళకు బుద్ధి చెప్పి అక్కణ్నుంచి ఆ మరుక్షణమే గైర్హాజరు అయిపోయాం.

మర్నాట్నుంచీ హరిపదుడిలో అనుకోనంతటి మార్పు వొచ్చి పడింది. ఇల్లు జేరుకున్న తర్వాత అతను గడ్డాలు - మీసాలన్నీ నున్నగా గొరిగించేశాడు. శ్మశానకాళి మందులు కూడా యివ్వడం మానుకున్నాడు. 'ఏవిటండీ యింత యిదిగా మారిపోయారని యెవరయినా అడిగినా, అందుకతను మారు పలకడు, ఉలకడు. ఎంతో సిగ్గుపడిపోతున్నట్టు మొహం చాటుచేసుకుని ఓ మూలను కూచుని వుండి పోయేవాడు పాపం." ★




సర్వ గర్భాశయ వ్యాధులను పోగొట్టి, ఆరోగ్యమును సంతానమొసగజేయును. అన్నిచోట్ల దొరకును. వెల 2-8-0
కృష్ణా లేబరేటరీ బెజవాడ



తయారు చేయువారు:
జెరాడ్ ఎలక్ట్రానిక్ ఇండస్ట్రీస్,
88, మింట్ స్ట్రీట్, మద్రాసు-3.

దీర్ఘ రోగములకు నమ్మకమైన చికిత్స
యోగ్యతాపత్రములు గలవు.
వివరములకు:
రావూస్ ప్రోడక్ట్సు
గుంటూరు.


జోక్సు
నవ్వించి నవ్వించే
హాస్యరసమాసపత్రిక
విడిప్రతి • సం. చందా
25 న.పై. 3 రు.
అన్నిచోట్ల డిపాజిట్సు కట్టగలఏజంట్లుకావాలి
వివరములకు: మేనేజర్, "జోక్సు" గుంటూరు-2